
1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 17 జూన్ 2023



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-సదాశివపేట



అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారునికి శుక్రవారం సదాశివపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజయులు, మైనారిటీ నాయకులు అక్బర్ హుస్సేన్, సమీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల దగ్గర లంచం అడగడం సిగ్గుచేటు

నవతెలంగాణ-సంగారెడ్డి



రైతుల వద్ద రెవెన్యూ అధికారులు లంచాలు అడగడం సిగ్గుచేటని తెలంగాణ మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాలో పాస్‌బుక్ ఇవ్వడానికి రైతువద్ద తహసీల్దార్ రూ.5000 లంచం అడగడం దురదృష్టకరమన్నారు. రెవిన్యూ వ్యవస్థలో ఇలాంటి అవినీతి జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్పటికీ.. ఏదో రకంగా చేతివాటం చూపుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని మార్పులు తెచ్చినా అధికారులు మాత్రం లంచాలు లేనిదే ఏ పని కూడా చేయడం లేదన్నారు. రెవిన్యూ వ్యవస్థలో లంచాలకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని తహసిల్దార్ శోభన్ బాబును సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మంజీరా రైతు సమైక్య ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగ్రామ్ శెట్టి, వెంకట్రావు, శశిధర్, మల్లన్న, శివానందం, శంకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీగా పదోన్నతి పొందిన టి.ఉష విశ్వనాథ్‌కు సన్మానం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎస్పీగా పదోన్నతి పొందిన అదనపు ఎస్పీ టి.ఉష విశ్వనాథ్‌ను జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు తదితులున్నారు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ మనోజ్ కుమార్‌కు పీహెచ్‌డీ




నవతెలంగాణ-పటాన్‌చెరు

'ఫినైల్ కార్బమేట్‌లు, టెట్రాహైడ్రోఫ్యూరాన్ ఉత్పన్నాల సంశ్లేషణ కోసం పరివర్తన లోహ ఉత్ప్రేరకాలు ఉపయోగించడం ద్వారా ఫంక్షనల్ గ్రూపు పరివర్తనాలు' అనే అంశంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వి.మనోజకుమార్ ను డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చితలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. లింగాడ్‌లను ఉపయోగించడం ద్వారా ఫినైల్ కార్బమేట్‌లు, టెట్రాహైడ్రో ఫ్యూరాన్ ఉత్పన్నాలను సంశ్లేషణ చేయడంతోపాటు ప్రత్యక్ష సీ-హెచ్ బాండ్ ఇనిషియేషన్ తర్వాత ఆక్సీకరణ క్రాస్-కప్లింగ్ ఈ పరిశోధన ప్రధాన లక్ష్యంగా ఆయన వివరించారు. మనోజ్ కుమార్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె. నగేష, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

పెటరా కంపెనీ తినుబండారాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట



పెటరా కంపెనీ పేరుతో దేశాయి బీడీ కంపెనీ ఉత్పత్తి చేస్తున్న తినుబండారాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పెటరా కంపెనీ పేరుతో కార్మికులకు సరఫరా చేస్తున్న ఆల్ చిప్స్, బటాని, పల్లీలు, తినుబండారాలను వెంటనే దేశాయ్ బీడీ కంపెనీ ఉపసంహరించుకోవాలన్నారు. కురుకురే, ఆల్ చిప్స్, బటాని, పల్లీల, ప్యాకెట్లను తక్కువ ధరకే ఇస్తున్నామని చెప్పి కార్మికులపై బలవంతంగా రుద్దడం సరికాదన్నారు. రాత్రనకా పగలనకా బీడీలు చుడుతూ నిద్రాహారాలు మాని బీడీలు చేస్తుంటే దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయన్నారు. ప్రతి ఒక్క కార్మికురాలు రూ.300 నుండి 500 రూపాయల వరకు ప్రతినెల చెల్లించి కురుకురే ప్యాకెట్లు తినుబండారాలను తీసుకోవాలని టేకేదారులు బలవంత పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. దేశాయ్ బీడీ కంపెనీ యాజమాన్యాలు కార్మికులకు వేయి బీడీలకు 9 రూపాయలు కట్ చేస్తున్నారని.. బటువాడ సరియైన పద్ధతిలో ఇవ్వకుండా అడుగడుగునా దోపిడీకి గురి చేస్తున్నారని మండిపడ్డారు. దేశాయి బీడీ కంపెనీ కార్మికులకు ఆకులో కోత, తంబాకులో కోత వేతనాలలో కోత, కార్మికులను అనేక ఇబ్బం దులకు ఒత్తిడి చేస్తున్నారన్నారు. కంపెనీకి వ్యతిరేకంగా మాట్లాడిన టేకిదారులపై కార్మికులపై కంపనీ కక్షపూరితంగ వ్యవహరిస్తుందన్నారు. ఈ స్నాక్స్ తినుబండారాలతో చిన్నపిల్లల అనారోగ్యాలకు గురవుతున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి దేశాయ్ బీడీ కంపెనీ యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు లేనియెడల కార్మికుల చేత దేశాయ్ కంపెనీ ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.


పట్టణ ప్రగతి దినోత్సవంలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళల కోసం ముగ్గుల పోటీలు ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి భారీ మానవహారంలో పాల్గొన్నారు. ప్రగతి దినోత్సవ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మున్సిపాల్టీల అభివృద్ధికి సీ.ఎం కేసీఆర్ చేసిన సేవలను కొనియాడారు. నేడు బొల్లారం మున్సి పాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి వైపుగా పయనిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ రాజేంద్ర కుమార్ తో కలిసి సన్మానించారు. అదేవిధంగా మహిళా సంఘాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి (బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు), నీహారిక, గోపాలమ్మ , రాధా, చంద్రయ్య , కోప్షన్ సభ్యులు మునీర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి , వెంకటయ్య, వెంకీ, మున్సిపల్ అధికారులు, మహిళలు, మెప్మా, అంగన్వాడీ, స్థానికులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలి




నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని బీజేపీ జిల్లా సీనియర్ నేత టి.రవిందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైస్సార్ కాలనీ జగన్నాథ్ టెంపుల్ వద్ద బీజేపీ సీనియర్ నాయకుడు బి. బాల్ సింగ్ సరిత ఏర్పాటు చేసిన నూతన కిరాణా షాపును ముఖ్య అతిథిగా హాజరై రవీందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఇలా స్వయం ఉపాధి కల్పించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టీ.సాయి కిరణ్‌రెడ్డి, వి.శ్రీకాంత్ యాదవ్, మహిళా మోర్చా అధ్య క్షురాలు డి. స్రవంతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, డాక్టర్ వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని బుదేరాచౌరస్తాలో నిర్మించనున్న మునిపల్లి మండలంలోని జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణాలకు ముని పల్లి ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ పైతర మీనాక్షి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సోదరుడు చంటి రాహుల్ కిరణ్‌లు శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధిని కేటాయించడంతోపాటు.. ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉచితంగా కంటి అద్దాలు అందించినట్లు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధానకార్యదర్శి శశికుమార్, యువత అధ్యక్షుడు ఆనంద్, ఆర్ఐ రవీందర్, నాయకులు నారాయణ, శశంకర్, కుతుబోద్దీన్, సుభాష్, విఠల్, మౌలాన, జర్నలిస్టులు పాల్గొన్నారు.

విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

విత్తనాలను, ఎరువులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడిఏ బిక్షపతి హెచ్చ రించారు. న్యాల్‌కల్, చాల్కి గ్రామాల్లో గల ఫర్టిలైజర్ దుకాణా లను శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు తప్పనిసరిగా రిసీ ట్ ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి లావణ్య తదితరులున్నారు.

బారులు తీరిన...
వృత్తిదారులు

- కుల, ఆదాయ సర్టిఫికెట్లు అందక తిప్పలు
- మీ-సేవలో సర్వర్ డౌన్.. అదనపు బాదుడు
- దశాబ్ది ఉత్సవాల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది
- సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం
- మీ-సేవ, తహసీల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు
- దరఖాస్తుల గడువు పెంచాలని డిమాండ్

కుల, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో ఉన్న వృత్తిదారులందరూ దరఖాస్తులు చేసుకునేందుకు ఆన్‌లైన్ సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఒకేసారి వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. దీంతో మీ-సేవా కేంద్రాల్లో సర్వర్ డౌన్ అయి దరఖాస్తుల్ని అప్‌లోడ్ చేయడంలో ఆలస్యమవుతుంది. దశాబ్ది ఉత్సవాల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది బిజీగా ఉండడంతో కుల, ఆదాయ సర్టిఫికెట్ల జారీ విషయంలో పట్టించుకోని పరిస్థితి ఉంది. దీంతో వృత్తిదారులు మీ-సేవా, తహసీల్ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

15 రకాల కుల, చేతి వృత్తిదారులకు ఆర్థిక పరిపుష్టిని కల్పించే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం బీసీ కార్పొ రేషన్ ద్వారా దరఖాస్తుల్ని ఆన్‌లైన్ పద్ధతిలో స్వీకరిస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో వెనుకబడిన వర్గాల్లోని కుల, చేతి వృత్తిదారులకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించేందుకు 15 రకాల వృత్తి కులాల్ని గుర్తించారు. నాయిబ్రాహ్మణ, రజక, సగర, ఉప్పర, కుమ్మరి, శాలివాహన, అవుసలి, కంసాలి, కుమ్మరి, కంచరి, వడ్ల/వడ్రంగి, కృష్ణ బలిజ పూసల, మెదర, వడ్డెర, ఆరెకటిక, మేర, దర్జి, ఎంబీసీ కులాలకు చెందిన వాళ్లు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. 18 నుంచి 55 సంవత్సరాల లోపు వయసు కల్గిన వాళ్లు కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాల్ని మీ-సేవ ద్వారా పొంది ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.150000/ , పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల ఆదాయానికి మించి ఉండకూడదు. ఏప్రిల్ 2023లో తీసిన ఆదాయ ధృవ పత్రంతో దరఖాస్తు చేయాలి. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో, బ్యాంక్ పాస్‌బుక్‌తో మీ-సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వృత్తిదారులు వివిధ ధృవీకరణ పత్రాలు పొందడం మాత్రం కష్టంగా మారింది.

కుల, ఆదాయ పత్రాల జారీలో జాప్యం

కుల, చేతివృత్తిదారులు ఆర్థిక సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు మీ-సేవా కేంద్రాలకు వెళుతున్నారు. దరఖాస్తు చేసుకోవాలంటే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలి. అవి జారీ చేసిన తర్వాతనే మీ-సేవా కేంద్రంలో ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివిధ వృత్తిదారులకు కుల ధృవీకరణ పత్రాల్లేవు. వృత్తిదారుల కుటుంబాల్లో మహిళల పేరిట దరఖాస్తు చేసుకోవాలంటే చాలా చిక్కులు ఎదురవుతున్నాయి. పెళ్లిళ్లు చేసుకుని కోడళ్లుగా వచ్చిన వాళ్ల సర్టిఫికెట్లలో తండ్రి పేరు ఉంటుంది. దరఖాస్తుల్లో మాత్రం లబ్ధిదారుడి భర్త పేరు అడుగుతుంది. ఆమె పేరిట ఉన్న కుల ధృవీకరణ పత్రంలో భర్త పేరు లేనందున అవి చెల్లుబాటు కావడంలేదు. దీంతో కొత్త కుల ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే అవి జారీ చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారు. చాలా మందికి ఇప్పటికీ కుల ధృవీకరణ పత్రాల్లేవు. ఆదాయ సర్టిఫికెట్ ఈ ఆర్థిక సంవత్సరంలో జారీ చేసినదే దరఖాస్తులో పొందుపర్చాల్సి ఉంది. అందుకోసం వృత్తిదారులందరూ ఆదాయ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. మీ-సేవలో దరఖా స్తులు చేసుకున్న తర్వాత రెవెన్యూ అధికారులు వాటిని పరిశీ లించి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. రెవెన్యూ అధికారులు దశాబ్ది ఉత్సవాల్లో బిజీగా ఉండడంతో కుల, ఆదాయ ధృవీకరణ దరఖాస్తుల్ని పరిశీలించి సర్టిఫికెట్ల జారీ చేసే విషయాన్ని పట్టించుకోవడంలేదు. కుల సర్టిఫికెట్లు జారీ చేయాలంటే గ్రామ, పట్టణాల్లోని వీఆర్ఎలు, పంచా యతీ కార్యదర్శుల ద్వారా విచారణ చేసి ధృవీకరించాల్సి ఉంటుందని, అందుకే ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారు.

మీ-సేవా సర్వర్ డౌన్

వృత్తిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు మీ-సేవా కేంద్రాల్లో బారులు తీరుతున్నారు. లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునే వాళ్లు, కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసేవాళ్లందరూ ఒకే సారి అప్‌లోడ్ చేస్తుండడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మీ-సేవా సర్వర్ డౌన్ అవుతుంది. దీంతో ఒక్కో దరఖాస్తు అప్‌లోడ్ కావడానికి చాలా సమయం తీసుకుంటుంది. దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్లిన వాళ్లు రోజంతా మీ-సేవా కేంద్రాల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు కూడా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తులు చేస్తున్నారు. వివిధ కళాశాల్లో అడ్మిషన్లు, పరీక్షలు, నోటిఫికేషన్ల దరఖాస్తులు చేసుకుంటుండడంతో సర్వర్ డౌన్ అవుతుందని మీ-సేవా నిర్వాహకులు చెబుతున్నారు. సర్వర్ డౌన్ అవుతుందనే నెపంతో మీ-సేవా నిర్వాహకులు దరఖాస్తుదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రూ.200 వరకు వసులు చేస్తున్నారు.

గడువు పెంచాలి

లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలి. ఈ నెల 9 నుంచి 20 వరకు దరఖాస్తులకు గడువు ఇచ్చారు. జిల్లాలో వృత్తిదారులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల్లేవు. వాటి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు వెనువెంటనే సర్టిఫికెట్లను జారీ చేయడంలేదు. దశాబ్ది ఉత్సవాలు ఈ నెల 22 వరకు ఉన్నాయి. అప్పటి వరకు రెవెన్యూ అధికారులు సర్టిఫికెట్లను జారీ చేయని పరిస్థితి ఉంది. అందుకే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణకు గడువును మరో పది రోజులు పొడిగించాలి.

– హనుమంతు,
రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

నవతెలంగాణ-వెల్దుర్తి


లక్ష రూపాయల సాయానికి దరఖాస్తు చేయడం కోసం కుల, ఆదాయ, నివాస ధ్రువ పత్రాల కోసం పదిరోజులుగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. సర్వర్ డౌన్‌తో పత్రాలు రావడం లేదంటూ పలువురు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. వారికి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. లక్ష రూపాయల సాయానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 20 చివరి తేదీ అని.. అయితే సర్టిఫికెట్లు మాత్రం సర్వ్ డౌన్ వల్ల చేతికి రాక పోవడంతో



ప్రలజు ఆందోళన చెందుతున్న మాట వాస్తవమేనన్నారు. ఈ మేరకు సంబంధిత తాసిల్దార్‌తో మాట్లాడగా.. రాత్రి, పగలు పనిచేసి సర్టిఫికేట్లు అందజేస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. దీంతో ప్రజలు ఆందోళన విరమించారు.

ప్రజల చెంతకే పౌర సేవలు






నవతెలంగాణ-పటాన్‌చెరు, రామచంద్రాపురం

ప్రజల చెంతకే పౌర సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటి సారిగా వార్డు కార్యాలయాల వ్యవస్థను ఏర్పాటు చేశారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటన్‌చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డిలతో కలిసి నూ తన కార్యాలయాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో వీటిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే కార్యాలయంలో అన్ని శాఖల సేవలు అందేలా వీటిని రూపకల్పన చేశారన్నారు. ప్రతి కార్యాలయంలో అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండడంతో పాటు, సిటిజన్ చార్టర్‌కు అనుగుణంగా సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ప్రజలను కేంద్రంగా చేసుకొని పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన రంగంలో చేపడుతున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రతి రాష్ట్రం నేడు తెలంగాణ వైపే చూస్తుందన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుతానికి మంచి పేరు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రోల్ మోడల్‌గా పటాన్‌చెరు నియోజకవర్గం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ పరిపాలన వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలతో ప్రజలకు పారదర్శకతతో కూడిన పరిపా లన అందించడం సాధ్యమవుతుందన్నారు. పటాన్‌చెరు మండ లం పాటి గ్రామంలో కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్‌తో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం మనకు ఏం చేసింది అన్న మూస ధోరణితో ఆలోచించకుండా మనం సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నామన్న ఆలోచనతో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో ప్రతి ఇంటా సంక్షేమం ఇంటి ముంగడ అభివృద్ధి అన్న లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సహకారం అందించిన దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,డి ఎల్ పిఓ సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఎంపీటీసీ సునీత గోపాల్ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు స్వామి గౌడ్, భూపాల్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలి


- కేవీపీఎస్, సామాజిక ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ మేధావి ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు మరో 152 మందిపై అక్రమంగా ఉపా కేసులను పెట్టారని.. వాటిని తక్షణమే ఉపసంహరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు దుర్గ ప్రసాద్, ఇమ్మయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని మహనీ యుల విగ్రహాల వద్ద సామాజిక ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక మంది సివిల్స్ విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు ప్రజాస్వామిక ఉద్యమాలకు పాఠాలు నేర్పుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా ఉన్న ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా కేసు పెట్టడడం సరైంది కాదన్నారు. వృద్ధాప్యంలో ఆయన ఏ ప్రభుత్వ సంస్థలను కూలుస్తాడని అతడిపై ఉపా కేసులు పెట్టారని ప్రశ్నించారు. ఎప్పుడో మావోయిస్టులతో సమావేశమైనట్లు ఆధారాలు ఉంటే అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయలేదని.. ఉద్దేశ్యపూర్వకంగానే ప్రజా ఉద్యమాలను అణిచివేసే కుట్రల్లో భాగమే ఈ ఉపా కేసులు అని విమర్శించారు. తక్షణమే ఆ ఉపా కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ కేసులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, టిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్, సామాజిక ప్రజాసంఘాల నాయకులు మోహన్ దాస్, పోతరాజు పవన్, ఎర్రారం దాస్, సుంచుల ప్రవీణ్, గైని బస్వరాజ్ ,విద్యాసాగర్, శ్రీకాంత్, యాదగిరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దు



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి కే.నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం ప్రారంభమై 20 ఏండ్లుపూర్తయినప్పటికీ.. సరైన వేతనాలు చెల్లించకపోయినా, సకాలంలో బిల్లులు ఇవ్వకపోయినా, పిల్లలకు అప్పటికప్పుడు వేడివేడి ఆహారం వండి వడ్డిస్తున్న కార్మికుల పొట్ట కొట్టడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పిల్లలు కడుపు నిండా భోజనం చేస్తారని, అక్షయపాత్ర ద్వారా వచ్చిన ఫుడ్‌ను పిల్లలు సరిగా తినక అర్ధాకలితో సతమత మవుతాం న్నారు. అక్షయపాత్ర సంస్థ ద్వారా ఆహారాన్ని అర్ధరాత్రి నుంచి తయారు చేసి.. తెల్లారేసరికి పాఠశాలలకు తీసుకువస్తే.. మధ్యాహ్నం వరకు ఆ ఆహారం పాడైపోతుందన్నారు. అక్షయపాత్ర ద్వారా వచ్చేటటువంటి భోజనంలో నీళ్ల చారు, పప్పుచారు తప్ప వేరే కూరగాయలు ఉండడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా వారానికి మూడు కోడిగుడ్లు పిల్లలకు మధ్యాహ్న భోజన కార్మికులు పెడుతున్నారని, అక్షయపాత్ర ద్వారా వచ్చే ఆహారంలో గుడ్డు ఉండదన్నారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు కొంతమంది వారికి పని భారాన్ని తగ్గించుకోవడం కోసం మధ్యాహ్న భోజన కార్మికులతో బలవంతంగా సంతకాలు చేయించుకొని మోసపూరిత మాటలతో మభ్యపెట్టి అక్షయ పాత్రకు అనుకూలంగా సంతకాలు చేయాలని తీర్మానాలు చేశారన్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి ఇప్పటివరకు ఏ విధంగా పాఠశాలలో కార్మికులు వంటచేసి భోజనాన్ని అందించారో అదేవిధంగా.. మధ్యాహ్న భోజన కార్మికుల ద్వారానే ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్త పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ గీతాంజలితోనే సాధ్యం

నవతెలంగాణ-గజ్వేల్



విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్తు తీర్చిదిద్దాలంటే గీతాంజలి విద్యాసంస్థలతోనే సాధ్యమవుతుందని గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వంటేరు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. గీతాంజలి సంస్థ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, నర్సరీ టు టెన్త్ ఇంగ్లీష్ మీడియం వరకు ఉన్నదన్నారు. మంచి విద్యాబోధన, ఉన్నత చదువులు చదువుకున్న అధ్యాపకులు ఉన్నారని.. ఇలాంటి చోట విద్యార్థులను చేర్పిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తల్లిదండ్రులు కూడా ఆ దశగా అడుగులు వేయాలని కోరారు. గజ్వేల్ నుండి హైదరాబాద్‌కి వెళ్లి అక్కడ కార్పొరేట్ కళాశాలలో లక్షల కొద్ది ఫీజులు చెల్లించి చదివిన విద్యార్థుల ఫలితాలకు ధీటుగా.. తమ కళాశాల విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. గజ్వేల్‌లోనే తక్కువ ఫీజులకు మంచి బోధన అందిస్తూ.. విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దేలా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గజ్వేల్ లో నిన్న మొన్నటి వంకు గీతాంజలి జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాల ఉండగా, ప్రస్తుతం గీతాంజలి (ఒలంపియాడ్) స్కూలు కూడా ప్రారంభించామన్నారు. భవిష్యత్ తరాలకు ఇంజనీర్స్, డాక్టర్స్, సైంటిస్టులను తయారేచేసే ఓ ప్రత్యేక వేదికగా గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ వేదికగా మారుతుందన్నారు. ఇంటర్, ఎంసెట్ కోర్సులను నిర్వహించి ఐపిఈ మార్చ్-2023, ఎంసెట్ ఫలితాల్లో సాధించిన మార్కులు, ర్యాంకులే తమ కళశాల బోధన గురించి తెలుపుతున్నదన్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా తమ విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు, మౌలిక వసతులు ఏర్పాటు చేశామ న్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా ప్రోత్సహించేందుకు గీతాంజలి విద్యాసంస్థలు ముందుంటాయన్నారు.

మాదకద్రవ్య రహిత గజ్వేల్‌ను నిర్మిద్దాం

నవతెలంగాణ-గజ్వేల్



మాదక ద్రవ్యరాహిత గజ్వేల్‌ను నిర్మిద్దామని గజ్వేల్ ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ మంద అంబదాస్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. మాదక ద్రవ్యాలను వ్యతిరేకి ద్దామని.. దాని నిర్మూలనకు అందరు కలిసి రావాలని పిలు పునిచ్చారు. యువత ఊర్లో కాదని.. ఉద్యోగంలో ఉండాలని అందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో విచ్చలవిడిగా మత్తు పదార్థాలకు విద్యార్థులు అలవాటు పడి ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తులో మునుగుతూ యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. బెల్టు షాపులు, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు గ్రామీణ ప్రాంతంలో విచ్చలవిడిగా దొరుకుతు న్నాయని.. దీన్ని నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల న్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ అవి మత్తు వల్ల ఆవిరి అయిపోతున్నాయని వాపోయారు. కాబట్టి మత్తు నుంచి యువతను కాపాడి.. పిల్లల భవిష్యతను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి విద్యావంతులు ముందుకు రావాలని కోరారు.

శరవేగంగా అంతర్గత డ్రయినేజీ నిర్మాణ పనులు

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామ పరిధిలో అంతర్గత డ్రయినేజీ నిర్మాణ పనులను శరవేగంగా చేపడుతున్నామని.. కాగా పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం లేకుండా ఎల్లవేళలా పర్యవేక్షిస్తున్నట్లు సర్పంచ్ సిమ్ముల నరసింహారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనుల్లో ఆలస్యమైన విషయం వాస్తవమేనని.. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరితగతన పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని.. ఎమ్మెల్యే సహకారంతో వాటిని కూడా పూర్తి చేసి జిల్లాలోనే ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

నేడే గిరిజనోత్సవం..

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(శనివారం) తెలంగాణ గిరిజనోత్సవాన్ని జిల్లాలోని 94 గిరిజన గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో గిరిజనులు వారి వారి సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపుగా అమ్మవారి దేవాల యానికి, సేవాలాల్ మహారాజ్ ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారన్నారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి ప్రజలకు తెలియజేస్తారన్నారు. నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలలో పదవ తరగతిలో 10/10 జి పి సాధించిన విద్యార్థులను, ఉన్నత పదవిలో ఉన్న అధికా రులను గుర్తించి సన్మానిస్తారన్నారు. కంది మండలం వడ్డేన గూడ తాండా గ్రామపంచాయతీ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఈ. శ్రీధర్ పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీలలో నిర్వహించు గిరిజనోత్సవంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అన్ని వర్గాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

మూడోరోజూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించిన ధ్రువ ప్రతాల పరిశీలన పోలీస్ కళ్యాణ మండపంలో గురువారం మూడో రోజు కొనసాగింది. 750 మంది అభ్యర్థులకు గాను 668 మంది హాజరైనట్లు అడిషనల్ ఎస్పీ టి. ఉష విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి టి. ఉషవిశ్వనాథ్ మాట్లాడుతూ వెరిఫికేషన్ కు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా తమతో పాటు వెరిఫికేషన్ లెటర్, సంబంధిత ధ్రువపత్రాలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక జిరాక్స్ కాపి తీసుకొని, తమ కు కేటాయించిన రోజున, సమయానికి పోలీస్ కళ్యాణ మండపంలో హాజరు కావాలని సూచించారు. ఈ ధ్రువ ప్రతాల పరిశీలన కార్యక్రమములో పాలన విభాగం అధికారి కళ్యాణి, డిపిఓ సిబ్బంది, ఆర్‌టిఓ సిబ్బంది, ఐ.టి సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవాజ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని సీనియర్ రాజకీయ నాయ కులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఫెడ్కాన్ చైర్మన్ గడిల నవాజ్‌రెడ్డిని ఆయన నివాసంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆరోగ్య పరిస్థితుల గురించి, బాగోగుల తెల్సుకున్నారు. పట్టణ మండల పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, శ్రీధర్ రెడ్డి, అశోక్ ఉన్నారు.

కుతుబుద్దిన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ కుతుబుద్దిన్ ఎమ్మెల్యే మాణిక్ రావు సన్మా నించారు. శుక్రవారం పవిత్ర హజ్ యాత్ర చేస్తున్న సందర్భంగా వారికి శుభాకాం క్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండా లని దువా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంట రెడ్డీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మంకళ్ సుభాష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దిన్, సీనియర్ నాయకులు వైజ్యనాత్, ఇజ్రాయేల్ బాబీ, మిథున్ రాజ్, శివప్ప, పరుశురాం, లావన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో రూ.10లక్షలతో సీసీరోడ్డు పనులు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో జెడ్పీటీసీ మరియు సీడీపీ నిధుల కింద పది లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ యం.డి జాస్మిన్, జడ్పీటీసీ మీనాక్షి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కృషితో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, ఉప సర్పంచ్ తుండుం శాంతమ్మ సుభాష్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ నిధులతో ప్రభుత్వాస్పత్రిలో అభివృద్ధి పనులు



నవతెలంగాణ-కొండాపూర్

సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రతి వ్యక్తికి ఉండాలని.. ఎస్బిఐ బ్యాంక్ సిఆర్ఐ నిధులతో కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిలా తీర్చిదిద్దడం ఎంతో ఆనందంగా ఉందని శుక్రవారం కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్‌బిఐ కోర్టు స్టేట్ సంగారెడ్డి బ్రాంచ్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలతో ఆపరేషన్ థియేటర్లో ఏసీలు, మెడికల్ ఎక్విప్‌మెంట్స్, పూల కుం డీలు, వాటర్ ఫిల్టర్, ఏర్పాటు చేయగా ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సంధ్యారాణి కొం డాపూర్ మండలం వైద్య అధికారి రేష్మ అంజుమ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, సర్పంచులు వెంకటేశం గౌడ్, నాయకులు వంశీధర్ గౌడ్, ఫీల్డ్ ఆఫీసర్ షబానా, సిహెచ్ఓ లక్ష్మీనారాయణలు వున్నారు.

బొల్లారంలో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం



నవతెలంగాణ-ఐడిఎబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణరాష్ట్ర సాధన ఉద్యమంలో చేసిన పోరాటాలను, స్వరాష్ట్రం కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న అమరవీరులను ఈ సందర్భంగా గుర్తుచేసుకోకపోతే చరిత్ర హీనులమవుతామన్నారు. వారి త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ రాష్ట్రమన్నారు. మలిదశ ఉద్యమంలో పెట్రోల్ పోసుకుని అమరుడైన బొల్లారం తెలంగాణ ఉద్యమకారుడు ముస్తఫాని.. అతని పోరాట పటిమను అందరికి పూసగుచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

లక్ష సాయానికి దరఖాస్తు గడువు పెంచాలి



నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీ కులలాకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయానికి దరఖాస్తు కోసం గడువు తేదీని పెంచాలని బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో మండల ఎంపీడీపీకి శుక్రవారం వినతి పత్రం అందజేశరు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు శంకరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పెద ప్రజలను మరోసారి మభ్య పెట్టడానికి ఎంబిసి కులాలకు లక్ష రూపా యల సహాయం పేరిట ఎన్నికల నాటకానికి తెరతీసిందన్నారు. కేవలం 11 రోజుల సమయం ఇచ్చి దరఖాస్తు పెట్టుకోమని చెప్పిం దని.. కానీ కుల, ఆదాయ సర్టిఫికెట్లు రావడానికి నెల సమయం పడుతున్నదన్నారు. ఇప్పటికే మండలంలో కులం, ఆదాయం సర్టిఫికెట్లు కోసం వందల సంఖ్యలో అప్లికేషన్లు రాగా కేవలం 45 మందికి మాత్రమే సర్టిఫికేట్లు అందజేశారన్నారు. కాబట్టి ఈ గడువు తేదీని ఈ నెల 30 వరకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిజెపి యువ మోర్చ అధ్యక్షుడు ఉపేందర్,ఓబీసీ మోర్చ కార్యకర్తలు మోగులయ్య, శ్రీనివాస్, విఠల్, అడివయ్య నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పోతరాజుకుంటలోకి మురుగునీరు రాకుండా అరికట్టండి



నవతెలంగాణ-గుమ్మడిదల

అన్నారం పంచాయతీ పరిధిలో ఉన్న పోతరాజుకుంటలోకి ప్రకృతి నివాస్ డ్రయినేజీ మురుగు నీటి పైప్లైన్‌ను వేశారని దీంతో కుంటలోని నీరంతా మురుగు కంపు కొడుతున్నదని స్థానిక ప్రజలు, ముదిరాజ్ సంఘం గ్రామాధ్యక్షుడు దర్గా వీరేష్ ఆరోపించారు. కుంటలోంచి వస్తున్న దుర్గంధంతో పక్కనే ఉన్న రహదారి గుండా ప్రజలు నడవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేపలు పట్టడానికి వెళ్లిన ముదిరాజులు దుర్గంధం వాసనకు అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. చిన్న పిల్లలు ఆడుకోవడానికి పక్కనే బతుకమ్మ ఘాట్, పార్కును ఏర్పాటు చేసినప్పటికీ చెరువులో నుండి వెలువడుతున్న దుర్వా సనకు పిల్లల సైతం అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. వెంటనే పంచాయతీ పాలకవర్గం సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని డ్రైనేజ్ మురుగు వాటర్ పైప్‌లైన్‌ను వేరే చోటకు మళ్ళించే విధంగా డైనమిక్ ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి, పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు.

పల్లెలు, పట్టణాల్లో బృహత్తర అభివృద్ధి



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల క్రితం ఉన్న అభివృద్ధికి, నేడు ఉన్న అభివృద్ధికి చాలా తేడా ఉన్నదని.. నేడు పల్లెలు, పట్టణాల్లో బృహత్కర అభివృద్ధి జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సదాశివపేట పట్టణంలో శుక్రవారం జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె, పట్టణ ప్రగతిలో భాగంగా మార్కెట్ యార్డులు, స్మశానవా టికలు, క్రీడా ప్రాంగణాలు, మరుగుదొడ్లు నిర్మించుకున్నా మన్నారు. పార్కులను కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరందించడం బృహత్తరమైన కార్యక్రమమన్నారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్య సేవల కోసం బస్తీ దావకానాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా మహిళా గ్రూపులకు చెక్కులను అందజేశారు. అనంతరం మున్సిపాల్టీ పారిశుధ్య కార్మికులకు మరియు వివిధ రంగాల్లో పనిచేసిన ఉద్యోగులను సన్మానించి ఉత్తమ అవార్డులను అందజేశారు. పట్టణ ప్రగతి ద్వారా మౌలిక వసతులే కాక, పారిశుద్ధం పచ్చదనం కూడా పెంచుకోవడం జరిగిందన్నారు. అంతకుముందు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ గా కొనసాగి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, సాతాని శ్రీశైలం, పులి మామిడి రాజు, ఇంద్ర మోహన్‌గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, గుండు రవి, శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, బీఆర్ఎస్ పట్టణ చిల్ల మల్లన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బిట్ల ప్రేమ్, మైనారిటీ నాయకులు మోబిన్, సామి, నజీర్, జున్ను, మున్సిపల్ ఏఈ రాజేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇస్తాం

ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన పనిలేదు

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇండ్ల కోసం ఎవరు కూడా బ్రోకర్లను ఆశ్రయించొద్దని, ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో అందోల్ జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మిగిలి పోయిన వారికి కూడా ఇండ్లు కేటాయిస్తామని ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ 10 ఏండ్లలో పట్టణాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణాల్లో అనేక మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేసిందన్నారు. మహిళలకు కూడా కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చిందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే సమన్వయంతో పరిష్కరించుకుందామని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులను, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. పట్టణ ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య వైస్ చైర్మెన్ ప్రవీణ్, కమిషనర్ తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామా గౌడ్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి లక్ష్మణ్, మాధవి వెంకటేశం, భవాని నాగరత్నం గౌడ్, సుమిత్రా సత్యం, దుర్గేష్, నాగరాజు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం



నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాణి నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన బస్తీ దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ టిపిఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సహాయ సహకా రాలతో మున్సిపాల్టీలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నేడు ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకా రాలతో ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించుకోవడంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి,బోయిని బాలమణి బాలరాజు, బిజిలి రాజు,కొల్లూరు గోపాల్, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు, తల్లారి రాములు, యూనుస్,మున్సిపల్ కమిషనర్ సుజాత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చౌటకూరి బాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపా కేసును వెంటనే ఎత్తివేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ కామ్రేడ్ వి.సంధ్య ప్రజాపక్ష మేధావి ప్రొఫెసర్ జీ.హరగోపాల్ తదితర 152 మంది ప్రజాసంఘాల నాయకులపై తప్పుడు పద్ధతుల్లో ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు ఉపా కేసును నమోదు చేశారని.. వెంటనే ఈ కేసును ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ.. కామ్రేడ్ వి.సంధ్య గత నాలుగు దశాబ్దాలకు పైగా మహిళల హక్కుల కోసం పోరాడుతున్నదని గుర్తు చేశారు. ఆమె ఏనాడూ రహస్యంగా లేదన్నారు. బొంబాయికి చెందిన న్యాయమూర్తి సురేష్ రొండేళ్ల క్రితం మరణిస్తే ఆయన పేరును కూడా ఈ కేసులో ఇరికించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచానికి హక్కుల నాయకుడిగా, మేధావిగా, గొప్ప రాజనీతి ఆచార్యులుగా కొన సాగుతున్న ప్రో.హరగోపాల్ పైనా ఈ కేసును మోపడం సిగ్గుచేటన్నారు. అరుణోదయ విమలక్క, మోహన్ బైరాగితో పాటు తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులుగా పని చేసిన రఘునాథ్, సీఎల్సీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.గడ్డం లక్ష్మణ్, ప్రొ. పద్మజా షా, ప్రొ కాశీంలతో సహ మొత్తం 152 మంది మీద మోపిన ఈ కేసులు సరైనవి కావన్నారు. వెంటనే ఈ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గంజా హర్షత్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, జిల్లా నాయకులు సునీల్ పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

- హాజరుకాని పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-పుల్కల్

మండల అధ్యక్షురాలు చైతన్య విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు హాజరకాలేదు. ఉదయం 11.30కు ప్రారంభం కావాల్సిన సభ.. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభం అయింది. కాగా సభ ప్రారంభం కాగానే.. పలు రకాల సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీ శారు. గ్రామాల్లో చేసిన పనులకు నేటికీ బిల్లులు రాలేదని.. ఇదివరకు సమాశాల్లోనూ ఈ సమస్యను అధికారులు దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయిందని సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి చైతన్య మాట్లాడుతూ.. నేటికీ రైతుబంధు, రైతుబీమా రానివారు వెంటనే మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మూగ జీవాల్లో రోగాల నివారణకు ప్రతీరోజు గ్రామాలకు వెళ్లి పశువులకు వ్యాక్సిన్లు ఇస్తున్నామని పశు వైద్యాధికారి దీపాంకర్ తెలిపారు. ఇప్పటివరకు పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో 18 వేల జీవాలకు పలు రకాలకు సంబంధించిన మందులను సరఫరా చేశామన్నారు ఇటీవల రబీ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఐకెపి సిబ్బంది చేతివాటం ప్రదర్శించారని.. తరుగు, తాలు, తేమ పేరుతో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మీన్పూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ దుర్గయ్య ఏపీఎం శివలక్ష్మి పై తీవ్రంగా మండిపడ్డారు. అవినీతి చేసిన ధాన్యాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంపీడీవో మధులత కలుగజేసుకొని త్వరలోనే అట్టి ధాన్యాన్ని రికవరీ చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఇలా కేవలం 45 నిమిషాలు మాత్రమే సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ శశికుమార్, ఏపిఎం శివలక్ష్మి, ఎంపిటిసి శ్రీనివాస్ చారి, చక్రియాల సర్పంచ్ కిష్టారెడ్డి, మిన్పూర్ ఎంపీటీసీ దుర్గయ్య, మంతూర్ సర్పంచ్ శివమ్మ, బస్వాపూర్ సర్పంచ్ బేగరి సంగమ్మ విష్ణయ్య, ఉప్పరిగూడెం సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎలాంటి తప్పుల్లేని స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వీరారెడ్డితో కలిసి డిఆర్ఓ, ఆర్డీవోలు నియోజకవర్గ తహసీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అక్టోబర్ 01, 2023 నాటికి 18 ఏండ్లు నిండే యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. బీఎల్వోలు ఓటరు జాబితాతో ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి నుండి ఫారం - 6 సేకరించి నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితా పునః పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని, చిరునామా మార్పు, తదితర దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంలో జాప్యం చేయరాదన్నారు. ఒకే ఇంటి నంబరుతో ఆరు మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్నటైతే ధ్రువీకరించుకోవాలన్నారు. ఫారం 7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం ఉంటేనే జాబితాలో పేర్లు తొలగించాలని, గతంలో తొలగించిన వారి పేర్లు మరో మరు క్షేత్రస్థాయిలో పరిశీలించి పొరపాటుగా తొలగిం చినట్లైతే తిరిగి ఫారం - 6 ద్వారా నమోదు చేయాలన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుటలో ఆయా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సిపిఓ మనో హర్, డిఆర్ఓ నగేష్, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రగతి



నవతెలంగాణ-జహీరాబాద్

సీఎం కేసీఆర్ ఆలోచనలు, మంత్రి కేటీఆర్ మార్గదర్శకంలో తెలంగాణ పట్టణ ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందని.. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కృషితో జహీరాబాద్ పట్టణం జిగేలుమంటున్నదని ఎమ్మెల్యే మాణిక్య రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జహీరాబాద్ మున్సిపల్ ఆఫీస్ నుంచి నిర్వహించిన పారిశుధ్య వాహనాల ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. పరిపాలనా సంస్కరణలు, నూతన చట్టాలు, నిరంతరం నిధులతో తెలంగాణ పట్టణాలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్నాయన్నారు. మౌలిక వసతుల పెరుగుదల, మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పట్టణ ప్రగతి కార్యక్రమం అద్భుత ఫలితాలను ఇస్తోందన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రగతిలో భాగంగా రూ.44.50 కోట్లతో నూతనంగా వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు తదితర నిర్మాణాలను చేపట్టింద న్నారు. పట్టణంలోని 5947 స్వయం సహాయక సంఘాలకు రూ.16 కోట్ల రుణాలు ఇచ్చారన్నారు. 514 మంది వ్యాపారులకు రూ.ఆరు కోట్ల పైచిలుకు రుణాలను ఇప్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. గ్రీన్ బడ్జెట్ ద్వారా మూడు కోట్ల పైచిలుకతో 13 నర్సరీల, 31 పట్టణ ప్రకృతి వనాలు, 18 కిలోమీటర్ల మేరకు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి అనేక కార్యక్రమాలతో పట్టణం మొత్తం మెరిసిపోతుందన్నారు. అనంతరం సాఫయి కార్మికులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఇంచార్జీ అడిషనల్ డిఆర్‌డిఓ జయదేవ్, మున్సిపల్ కమిషనర్ మల్ల రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకళ్ సుభాష్, నర్సింలు, మురళి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు సయ్యద్ మోహివుద్దిన్, కేతకీ ఆలయ చైర్మన్‌వెంకటేశం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు, మెప్మఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని మారుమూల గ్రామమైన వీరారెడ్డిపల్లి మధిర గ్రామం మొల్లగూడెంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొల్లగూడంలో పురాతనమైన హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మాణానికి అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనను నమ్ముకున్న వారికి ఎల్లవేళలా అండగా ఉండి వారి అభ్యున్నతికి పాటుపడతానన్నారు. త్వరలో నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామ ప్రజలు, సర్పంచ్ సుంచు రేణుక స్వామి, పాలకవర్గం సభ్యులు కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో పాటు మండల ప్రజా ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపిటిసి బుద్దుల పార్వతమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర నాయకులు నల్లవల్లి ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు, డొనేషన్లను అరికట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలోని పయనీర్ స్కూల్‌లో అధిక ఫీజులతో పాటు డొనేషన్ల పేరుతో డబ్బులు దండుకుంటున్నారని వెంటనే ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదరు పాఠశాల ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. పయనీర్ పాఠశాలలో సీబీఎస్ పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ.. మరోవైపు రూ.10,000 డొనేషన్ పేరుతో అడ్మిషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఒకటో తరగతి విద్యార్థికి రూ.32 వేల ఫీజు, యూనిఫామ్, షూ, బుక్స్ కోసం రూ.5000 నుండి 8000 వరకు, స్టేషనరీ పేరుతో మరో రూ.8000 నుండి 15 వేల వరకు దండుకుంటూ పాఠశాలలో వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యను వ్యాపారంగా చేసి ఇష్టా నుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కాగా పాఠశాలలో బుక్స్, యూనిఫాం విక్రయించొద్దని అడగ్గా.. వచ్చే సంవత్సరం నుంచి విక్రయించమని చెప్పారన్నారు. దీంతో మండల విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా.. వారి వచ్చి యజమాన్యంతో మాటాడగా స్టేషనరీని తీసేస్తామని చెప్పారన్నారు. సీబీఎస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పయనీర్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని.. జిల్లాలో పర్మిషన్ లేని స్కూల్ సందర్శించి వాటిని సీజ్ చేయాలని కోరారు. లేని ఎడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేష్, సహాయ కార్యదర్శి రజినీకాంత్, వాణి, సాక్షి, రవి, పుడ్లిక్, అనిల్ తదితరులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన



నవతెలంగాణ-జహీరాబాద్

గత పది రోజులుగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో అడుగడుగునా ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతున్నదని విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పురపాలక సంఘం దశాబ్ది ఉత్సవాల సమావేశానికి సంబంధించి.. వేదికపై ఏర్పాటు చేసిన బ్యానర్లపై ప్రోటోకాల్ పాటించకపోగా జిల్లా కలెక్టర్ ఫోటోలు సైతం ముద్రించకపోవడం చర్చనీయాంశంగా మారింది. చివరికి మునిస్పల్ అధికారులు ప్రత్యేకంగా తయారు చేయించిన పట్టణ ప్రగతి నివేదిక కరదీపికపై కూడా కలెక్టర్ ఫోటోలు వేయకపోవడం పట్ల పలువురు అసహన వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాలు కేవలం ప్రచార ఉత్సవాలని.. పార్టీ కార్యక్రమంలా కొనసాగుతున్నాయని మేధావులు, విద్యావేత్తలు అసహన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన బ్యానర్ పై సఫాయి భాయి సలాం అని ముద్రించారు కానీ.. వారు భోజనానికి వెళ్లేసరికి భోజనం వడ్డించకుండా వెన్నుతిప్పడంతో కార్మికులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుండి వెళ్ళిపోతుండగా పలువురు అధికారులు కల్పించుకొని వారికి సముదాయించి భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

గుమ్మడిదల నుంచి పటాన్‌చెరుకు బస్ సౌకర్యాన్ని కల్పించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు వరకు గంటకొక బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బొంతపల్లి కమాన్ నుంచి పటాన్చెరు ప్రభుత్వాసుపత్రికి, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు వివిధ సమస్యలపై వెళ్లడానికి గుమ్మడిదల మండల ప్రజలు, బొంతపల్లి కమాన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం బస్టాండ్ కూడా ఏర్పాటు చేయలేదని వాపోయారు. వెంటనే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నవతెలంగాణ
మెదక్
శనివారం 17 జూన్ 2023



అవార్డును అందుకున్న చిట్కుల్ సర్పంచ్



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఉత్తమ సర్పంచ్ అవార్డును చిట్కుల్ సర్పంచ్ గోపాల్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ గోపాల్ రెడ్డి అవార్డును అందుకున్నారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-నంగునూరు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రాజగోపాల్‌పేట పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితుడికి అందజేశారు. ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన జక్కిరెడ్డి చంద్రారెడ్డికి చెందిన మొబైల్ ఫోన్ నంగునూరు నల్ల పోచమ్మ వద్ద మూడు నెలల క్రితం బైక్ పై నుంచి పోగొట్టుకున్నాడు. దీంతో చంద్రారెడ్డి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. సెల్ ఫోన్ వినియోగిస్తున్న అతని ఫోన్ నెంబర్ వివరాలు పోలీసులకు తెలియడంతో వెంటనే గుర్తించి అతని వద్ద నుంచి సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడిని రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌కి పిలిపించి సెల్ ఫోనును అందజేశారు.

అకుంఠిత దీక్షతో పల్లెల్లో పచ్చదనం, పారిశుధ్యం







నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రామ స్థాయి నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు అకుంఠిత దీక్షతో పనిచేయడం వల్లే నేడు గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో పరిఢవిల్లుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక మాయా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమంలో మాట్లాడుతు పల్లెలు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి మదిలో మెదిలిన ఆలోచన మానస పుత్రికలే ఈ కార్యక్రమాలకు నాంది అని అన్నారు. ఒకప్పుడు పల్లెలు అపరిశుభ్ర వాతావరణం కలిగి, శిథిలమైన భవనాలు, ముళ్ళపొదలు, మురుగు నీరు, సరైన రహదారులు, మంచి నీటి సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన కార్యక్రమాలలో ప్రజాప్రతిధులు, అధికారులు తపనతో పనిచేయడం వల్లే పల్లెలలో గుణాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో డంప్ యార్డులు, వైకుంఠ ధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాక్టర్, ట్రాలీ, డోజర్ వంటివి అందించి పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్య దిశగా నేడు పల్లెలు స్వయం సమృద్ధి సాధించాయని, పట్టణాలకు వలసలు వెళ్లిన వారు తిరిగి పల్లెల వైపు చూస్తున్నారని అన్నారు. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించుటకు పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు. అదేవిధంగా పట్టణాలలో పరిశుభ్రతకు సఫాయి కార్మికులను అధిక సంఖ్యలో నియమించుకోవడంతో పాటు, చెత్త సేకరణ వాహనాలను సమకూర్చామన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణా సాధించిన గ్రామాలలో ఎదో అసంతృప్తి ఉందని, గ్రామాలకు ప్రజాప్రతినిధులు కాని, అధికారులుకాని వెళ్లలేని పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి మేధావులతో చర్చించి పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు పల్లెలలో జవాబుదారీతనం, పోటీతత్వం పెరిగి ఒక గ్రామాన్ని మించి మరో గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధికి బండి చక్రాల నిరంతరం శ్రమిస్తున్నారని 90 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయన్నారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టాలను సరళం చేస్తూ బాధ్యతలు ఫిక్స్ చేసినందున నేడు ప్రజాప్రతినిధులు, అధికారులలో జవాబుదారీ తనం పెరిగి సమన్వయంతో చక్కటి ప్రణాళికతో పని చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల వల్ల గ్రామాలలో ఆహ్లాదవాతావరణం నెలకొందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రజాప్రతినిధువులు, అధికారులు, సిబ్బందికి, సఫాయి కార్మికులను జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో అతిధులు సన్మానించారు. అంతకుముందు పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిపై ప్రచురించిన కరపత్రాలను ముఖ్య అతిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, మునిసిపల్ చైర్మన్లు చంద్ర పాల్, రవీందర్ గౌడ్, జితేందర్ గౌడ్, మునిసిపల్ కమీషనర్లు జానకిరామ్ సాగర్, మోహన్, గోపాల్, ఉమాదేవి, జెడ్పి సీఈఓ శైలేష్, డీఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఓ సాయిబాబ, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- జులై 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- సీఐటీయు జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి



నవతెలంగాణ-మిరుదొడ్డి

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 7వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి కోరారు. శుక్రవారం మిరుదొడ్డిలో హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే అన్ని రకాల బెనిఫిట్స్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హమాలీ కార్మికులు తమ రక్తాన్ని చిందించి అనేక రకాల సేవలందిస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించి పి ఎఫ్ , ఈఎస్ ఐ సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ముందు వరుసలో హమాలి కార్మికులకు అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికుడికి రూ.6000ల పెన్షన్ అందించాలని, ప్రమాదాలు సంభవిస్తే ఎక్స్ గ్రేషియా లాంటివి చెల్లించాలన్నారు. ప్రభుత్వ స్పందించకపోతే ఈ సమస్యలపై రాబోయే కాలంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, హమాలీ వర్కర్స్ గోపాల్,లింగం, యాదయ్య,కృష్ణమూర్తి,రాజయ్య,నారాయణ,కమకయ్య,మల్లేష్,రాజు, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో పట్టణ వారోత్సవాలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం ఆవరణంలో పట్టణ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి స్థానిక రాందాస్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. కౌన్సిలర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కమిషనర్ జానకి రామ్ సాగర్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి దినోత్సవ ఉత్తమ సర్పంచ్‌గా మంద శ్రీహరి



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పల్లె ప్రగతి దినోత్సవం భాగంగా హవేలీ ఘనపూర్ మండలం లోని తొగిట సర్పంచ్ మంద శ్రీహరిని ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాజర్షి షా మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు శుక్రవారం మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్‌లో అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద శ్రీహరి మాట్లాడుతూ గ్రామ ప్రజలు, అధికారుల మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో గ్రామంలో పల్లె ప్రగతి అభివృద్ధి పనులు నిర్వహించడం ద్వారా అవార్డు వచ్చిందన్నారు. అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని జడ్ చెరువు గ్రామపంచాయతీ తండా గ్రామంలో గ్రామానికి చెందిన నేనావత్ తారి (40) రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కరిచి చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద అయిన తారీ కుటుంబానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యుల ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గుమ్ముల అజయ్, పంజా శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ రాజ్యలక్ష్మి , బాబు, జాలశ్రీకాంత్,తిరుపతి జగన్,బాల్య,గోపాల్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండల పరిధిలో జడ్చర్ తాండ గ్రామపంచాయతీలో నేనావత్తు తార (40) మరణించిన విషయం తెలుసుకున్న నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ యువసేన టీం ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ్యా నాయక్. టీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ నాయక్., రాజు నాయక్, .గోపాల్ నాయక్., మహేష్,. వికాస్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో బూమల్ల నరేష్ ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య మంజుల ఇద్దరు చిన్నపిల్లలు శరణ్య, వరున్ ఉన్నారు. నరేష్ మృతితో వీరు అనాథలుగా మారారు. విషయం తెలిసిన సంకాపుర గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మానవత్వంతో తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటూ తన వంతు సహాయం అందిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత శ్రీనివాస్ భరోసా కల్పించారు.

ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదవాలన్నారు. గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- గణనీయంగా పెరిగిన విద్యార్థుల సంఖ్య
- సకల సౌకర్యాలతో విద్యాబోధన
- నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్య బోధన
- అన్ని సౌకర్యాలతో తరగతి గదులు.





నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్య బోధన చేయడం జరుగుతుందని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నోడల్ అధికారి సాంబయ్య తెలిపారు. వెల్దుర్తి మాసాయిపేట మండల పరిధిలో ఆరు హై స్కూల్స్ ఉన్నాయన్నారు. అందులో సుమారు 1600 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మండల పరిషత్ పాఠశాలలతో కలిపి మొత్తం దాదాపు 3,616 మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామన్నారు. మన ఊరు మనబడి కింద అదనపు తరగతి గదులు కొన్ని చోట్ల మరమ్మతులు చేయడం జరిగిందన్నారు విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్ నిర్మించామన్నారు.తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు ఉన్నాయన్నారు. సైన్స్ సంబంధించిన ల్యాబ్లు ఉన్నాయన్నారు విద్యార్థులకు అవసరమైన యూనిఫార్మ్ అందుబాటులో ఉన్నాయన్నారు హై స్కూల్ విద్యార్థులకు 23 వేల టెక్స్ట్ బుక్స్ అవసరం ఉండగా 17,500 మాత్రమే వచ్చాయన్నారు. నోట్ బుక్స్ రావాల్సి ఉందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా ఈ నెల 20 తేదీన విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నామన్నారు. అందుకు విద్యార్థులకు టెక్స్ బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ పూర్తిస్థాయిలో అందించేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. గత నెలలో ప్రభుత్వ బడులలో పదో తరగతి చదివిన విద్యార్థులు విజయ దంక మోగించారన్నారు 10, 9.5 జీపి సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి పర్యవేక్షణ ఎల్లవేళలా ఉంటుందన్నారు అన్ని పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడంతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి

- సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. హవేళిఘనాపూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన భవన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు, గాజిరెడ్డిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బీఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్.హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ సూర్యతేజ, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు యామి రెడ్డి, సాప భాగ్యలక్ష్మి, కిషన్ నాయక్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప.సాయిలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, రామ్ రెడ్డి సిద్దిరాంరెడ్డి, నారాయణరెడ్డి విజయ్, రాములు, నాయకులు బిక్షపతి రెడ్డి సిద్దిరాం రెడ్డి, సాయ గౌడ్, నార్ల. సాయిలు, దుర్గారావు, మేకల. సాయిలు,రామచంద్ర రెడ్డి,బల్ రాజ్ హనుమంత్ రెడ్డి, రవీందర్ గౌడ్,సాప. శ్రీనివాస్, భీమయ్య దాస్, రవి పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ప్రమోద్ కుమార్ సమక్షంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతుల పరిస్థితిని తెలుసుకుంటామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ఇక నుంచి ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తామన్నారు. గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రైతులను పట్టించుకోవడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌కే పరిమితమైనట్లు ఆయన విమర్శించారు. జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. బ్లాక్‌లో విత్తనాలమ్మినా వ్యవసాయ అధికారులు చూసి చూడనట్లు వెళ్ళిపోతున్నారన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ రాజీవ్ గాంధీ డిక్లేర్షన్ పై 60 ప్రశ్నలు 60 నిమిషాలు అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. క్విజ్ పోటీల్లో పాల్గొనాలని వారు సూచించారు. యువత పాల్గొనాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు అంక్షారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు, పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పరుచూరి రాజు, శ్రీధర్, వహీద్, సాజిత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు 80 గిరిజన పంచాయతీలో ప్రత్యేక సభలు

నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం 80 గిరిజన పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజలు గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించాలన్నారు. గ్రామసభలలో ఆరు రకాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు గిరిజన సంక్షేమం కోసం తండాలు పంచాయతీలుగా హోదా కల్పించిన విషయాన్ని, విద్యా, ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్, బంజారా భవనం, ఆదివాసి భవనం, కొమరం భీమ్, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తున్న విషయాలను గిరిజన ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలను మాట్లాడించి సన్మానం చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లబ్ది పొందిన వివరాలతో ముద్రించిన కరపత్రాలు ఆవిష్కరించి పంపిణీ చేయాలని, అదేవిధంగా డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించాలన్నారు. 57 గ్రామ పంచాయతీలకు నూతనంగా మంజూరు చేసిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంఖు స్థాపన ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. మెదక్ మండలం మల్కాపూర్ తండాలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాసాయిపేట మండలం రామంతపూర్ తండాలో నరసాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాలలో ఎదురులేని శక్తిగా బీఆర్ఎస్



- మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య

నవతెలంగాణ-మర్కుక్

దేశ రాజకీయాలలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నేతృత్వంలోఎదురులేని శక్తిగా మారిందని మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ వస్తుందన్నారు. ఈ ఆదరణ చూసి బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అవినీతి, అక్రమాలు, ప్రదాన మంత్రి మోడి నేతృత్వంలో నియంత ,నిరంకుశ పాలన కొనసాగిందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు ఊతమిస్తూ, రైతుల.. సమస్యలను గాలికోదిలేసిందన్నారు. దేశంలో బీజేపీ ప్రత్నామ్యాయంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ, ఎదుగుదలను చూసి జీర్ణించుకోని బీజేపీ నేతలు బీఆర్ఎస్ నాయకులపై ఐటీ దాడులు నిర్వహించటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

నవతెలంగాణ 4



సిద్దిపేట

శనివారం 17 జూన్ 2023

ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లాలో నంగునూరు మండలం ఆయిల్ ఫామ్ సాగులో ముందంజలో ఉన్నామని అదే స్ఫూర్తితో ఈ ఖరీఫ్‌లో మరింత ఎక్కువగా సాగు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి సునీత సూచించారు. శుక్రవారం నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారు. రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డితో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారి బాలాజీ, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

- పరిశీలించిన జిల్లా ఇంటర్ విద్యాధికారి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, ఇంటర్మీడియట్ జిల్లా పరీక్షల కన్వీనర్ సూర్య ప్రకాష్ శుక్రవారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాకలో ఇంటర్ పరీక్షల తీరు ప్రశాంతంగా కొనసాగుతుందన్నారు. సోమవారం ప్రారంభమైన సప్లిమెంటరీ పరీక్షలు శనివారంతో ముగుస్తాయన్నారు. ఈ నెల 21 నుంచి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందుకు నియమింపబడ్డ లెక్చరర్లు ఆయా తేదీల ప్రకారం విధుల్లో తప్పనిసరిగా చేరాలని, లేనిపక్షంలో నిబంధనల ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనరల్ ఒకేషనల్ కోర్సుల్లో చేరాల్సిందిగా ఆయన సూచించారు. దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిండెంట్ ఇంగు శివకుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భాస్కర్, సిట్టింగ్ స్క్వాడ్ నగేష్,కళాశాల సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ పర్శరాములు అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్శారాములు మాట్లాడతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకే ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది , అన్నిరకాల హంగులతో వసతులను కల్పించి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలున్న ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని తల్లిదండ్రులు చేర్పించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు జానకీ రామ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ఆవిష్కరించారు. అనంతరం పట్టణ 23వ వార్డు శివాజీ నగర్‌లో చాయ్ స్టేషన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, పట్టణ కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, వడ్లకొండ సాయి కుమార్, మహ్మద్ రియజుద్దీన్,ఎడ్ల అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జగదేవపూర్



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జగదేవపూర్ మండలం పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గువ్వ కుమార్ (29) గత కొంత కాలంగా తనకు గల రెండున్నర ఎకరాల పొలంలో పందిరి వేసి కూరగాయ తోటలు సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. పెట్టుబడి రాక అప్పులు పెరిగినట్లు తెలిపారు. కాగా గురువారం రాత్రి ఇంట్లో నుంచి కనిపించకుండా పోయాడు తెల్లవారుజామున తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. పెట్టుబడి రాక అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులతో అప్పుడప్పుడు వాపోయాడని తెలిపారు. కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. మృతునికి భార్య బాలమని, కుమారుడు గౌతమ్(3)లు ఉన్నారు. వెంటనే ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గ్రామస్తులు కొరుతున్నారు.

గజ్వేల్‌లో మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మెడినోవా డయాగ్నొంట్ సెంటర్ ద్వారా సామాన్య ప్రజలకు మరింత సేవలు చెరువలోకి వచ్చాయని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం గజ్వేల్ సంగాపూర్ రోడ్డు లో ఎడ్యుకేషన్ హబ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మెడినోవా డయాగ్నోస్టిక్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపార మార్గాలను అన్వేషించాలన్నారు. నూతనంగా ప్రారంభించిన మెడినోవా డయాగ్నస్టిక్ సెంటర్ యజమానులు ఎడ్ల నర్సింలు, ఎస్ లక్ష్మణ్, పి నరేష్ ను అభినందించారు. వినియోగదారుల మన్నన పొందుతూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. గజ్వేల్ దినదిన అభివృద్ధి చెందుతుందని అత్యాధునిక వైద్య పరికరాలతో డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్,ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశం కోసం సర్టిఫికెట్‌ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం శుక్రవారం సర్టిఫికేట్‌లను పరిశీలించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ సూర్యనారాయణ తెలిపారు. ఈ నెల 19 వరకు సర్టిఫికెట్‌ల పరిశీలన కొనసాగుతోందన్నారు. సారంగపాణి, నితిన్ పవార్, సంధ్యారాణి, శ్రీనివాస్, విజయ్ కుమార్, కవిత, వైదేయి, రాజమౌళి, జ్యోతి, రాజు పాల్గొన్నారు.

వాన కాలం సాగుకు సన్నద్ధం

- పలకరించని తొలకరి చినుకులు
- ఈ ఏడాది పెరగనున్న సాగు
- వరుణుడి కోసం ఎదురుచూస్తున్న రైతులు







నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వానకాలం సీజన్‌లో పంటల సాగు కోసం రైతులు సిద్ధమవుతున్నారు. వరి, ఇతర పంటలను సాగు చేసే పనిలో నిమగ్నమయ్యారు. పశువుల ఎరువును పంట పొలాలకు తరలిస్తున్నారు. దుక్కులు దున్నేందుకు సిద్ధంగా ఉన్న రైతులు వరుణుడి కోసం ఎదురుచూస్తున్నారు. హుస్నాబాద్ డివిజన్‌లోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాలలో గత ఏడాది వరి సాగు 65 ఎకరాలు, పత్తి 35 వేల ఎకరాలు, మక్కజొన్న 7 వేల ఎరాలలో సాగు చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంటల సాగు పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది హుస్నాబాద్ డివిజన్ లో వరి సాగు 70 వేల ఎకరాలు, మక్కజొన్న 10 వేలు, పత్తి 40 వేల ఎకరాలు సాగుకు సిద్ధంగా ఉంది. గత సంవత్సరం జూన్‌లో పంటల సాగు జోరు అందుకుంది. ఈ ఏడాది అన్నింటిలో సాగు పెరిగింది. వర్షాకాలం సీజన్ 20 రోజులు వర్షాలు పడటం లేట్ కావడంతో రైతులకు వర్షం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. గత ఏడాది వరి నారు వేయడంతో పాటు పత్తి విత్తనాలు కూడా రైతులు దుక్కిలో పెట్టుకున్నారు. వర్షాలు సరైన సమయంలో పడకపోవడంతో దీర్ఘకాలిక పంటలు వేసే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. 150 రోజుల పంటలను సాగు కంటే, 120 రోజుల పంటలను సాగు చేసుకుంటే మేలు ఉంటుంది. పత్తి జులై 15 వరకు సాగు చేసుకునే అవకాశం ఉంది. వారం రోజుల్లో వర్షాలు పడితే అన్ని రకాల పంటల సాగుకు మేలని వ్యవసాయ అధికారులు అంటున్నారు. ఈ వానకాలం సీజన్‌లో సాగు అయ్యే పంటలకు అనుగుణంగా విత్తనాలను సైతం అందుబాటులో వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. విత్తనాలకు ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీ అందించడం లేదు. ప్రైవేట్ డీలర్ల వద్ద విత్తనాలు అందుబాటులో ఉంటున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం సొసైటీల ద్వారా జనుము జీలుగు విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించారు.

పలకరించని తొలకరి జల్లులు

వర్షాకాలం పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమైనప్పటికీ తొలకరి చినుకులు పడకపోవడం ఆందోళన కలిగిస్తుంది. దీంతో వర్షాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. వర్షాకాలం ప్రారంభం అయినప్పటికీ తొలకరి వానలు రోహిణి మృగశిర కార్తులు పంటలు వేసుకునేందుకు అనుకూలం. రెండో కార్తి సగం అయిపోయినప్పటికీ అనుకూలమైన వర్షాలు కురియడం లేదు. తొలకరి చినుకులు రోహిణి కార్తిలో ముందుగా ప్రారంభమైనట్లు వాతావరణంలో మార్పులు కనిపించినప్పటికీ రైతులకు నిరాశే ఎదురవుతుంది.

రోజు ఎండలు ఉండడంతో రైతులలో సంతోషం లేకుండా పోయింది. ఆకాశంలో మార్పులు సంభవిస్తున్నా వర్షాలు కురియక రోహిణి మృగశిర కార్తులు దాటుతున్నాయి. ఇప్పటికే చెలక పొలంలో విత్తనాలు నాటడం పూర్తి కావాల్సి ఉంది. వానలు కురియకపోవడంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు.

తొలకరి చినుకులు పడితే భూములను చదును చేసి పంటల సాగుకు సిద్ధం చేసుకునేవారు. వర్షాలు ఎప్పుడు కురుస్తాయని, దుక్కులు ఎప్పుడు దున్నుదామా అని రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. గత ఏడాది జూన్‌లో రైతులు దుక్కులు దున్ని పత్తి మొక్కజొన్నలు సాగు చేసుకున్నారు. వరి నారు మడులు దున్నుకున్నారు. ఈ ఏడాదిలో వ్యవసాయానికి సిద్ధమైన రైతులు వరుణుడి కోసం ఎదురు చూడక తప్పడం లేదు.

వారంలో వర్షాలు పడితే అన్ని పంటల సాగు



వారం రోజుల్లో వర్షాలు పడితే అన్ని రకాల పంటలను సాగు చేసుకోవచ్చు. సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో దీర్ఘకాలిక పంటలకు ఇబ్బందులు ఉంటాయి. 150 రోజుల పంటల సాగు కంటే, 120 రోజుల పంటలను సాగు చేసుకుంటే మేలు. పత్తి జులై 15 వరకు సాగు చేసుకునే అవకాశం ఉంది. గత ఏడాది కంటే ఈ ఏడాది పంటల సాగు పెరిగే అవకాశం ఉంది.

వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి మహేష్

ఎర్రవల్లికి అంతర్జాతీయ గుర్తింపు

- పంచాయతీకి ఐఎస్ఓ 9001:2015 ధ్రువీకరణ
- క్వాలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్‌కు ఎంపిక
- మరో మైలురాయిని దాటిన ఎర్రవల్లి గ్రామపంచాయతీ



నవతెలంగాణ-మర్కుక్

ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండడైజేషన్ సంస్థ అందించే క్వాలిటీ మేనేజ్మెంట్ ఐఎస్ఓ 9001:2015కి సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి ఎంపికైంది. అంతర్జాతీయ స్థాయి నాణ్యత ప్రమాణాలతో పౌర సేవలు అందిస్తున్న గ్రామాల జాబితాలో ఎరవల్లి గ్రామం చోటు దక్కించుకుంది. సాధారణంగా ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ కోసం వ్యాపార సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, కార్పొరేట్ సంస్థలు మాత్రమే తమ సంస్థాగత ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలు తెలిపేందుకు దరఖాస్తు చేసుకుంటాయి. ఈ తరహాలోనే తాజాగా గ్రామపంచాయతీ సేవలు సైతం నాణ్యత ప్రమాణాలతో కూడుకున్నవని పౌర సమాజానికి తెలియజేయడమే లక్ష్యంగా గ్రామపంచాయతీలు సైతం ఐఎస్ఓ సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకుంటున్నాయి

ఈ కేటగిరిలోనే ప్రామాణికంగా

గ్రామపంచాయతీలో పౌరులకు అందిస్తున్న సేవలపై క్వాలిటీ మేనేజ్మెంట్ గుర్తింపు కోసం నీటి సరఫరా, విద్యుత్ సేవలు, ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, జనన, మరణ మరియు వివాహ ధ్రువీకరణ ధ్రువపత్రాల జారీ, సీసీ రోడ్లు, హరితహారం, నర్సరీ నిర్వహణ, పారిశుద్ధ్య సేవలు, వైద్య సేవలు తదితర అంశాలే ప్రామాణికంగా ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండైజేషన్ ఐఎస్ఓ 9001:2015కు మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామం దరఖాస్తు చేసుకున్నది. నాణ్యతా ప్రమాణాలను డాక్యుమెంటేషన్ ఆధారంగా పూర్తిస్థాయిలో పరిశీలించిన ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండడైజేషన్ అధికారుల బృందం సంబంధిత సర్పంచులు, కార్యదర్శులతో ఇంటర్వ్యూ నిర్వహించి అంతర్జాతీయ ప్రమాణాలను సరిచూసుకొని ఐఎస్ఓ -9001 సర్టిఫికెట్లకు ఎంపిక చేశారు.

జూన్ 15న రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా ఎర్రవల్లి గ్రామానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్‌ను గౌరవ పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రవల్లి దయాకర్ రావు , విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి గ్రామ సర్పంచ్ శ్రీమతి మొండి భాగ్యలక్ష్మి బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి విద్యావికాస్ రెడ్డిలకు అందజేశారు.

చాలా సంతోషంగా ఉంది



ఎర్రవల్లి గ్రామానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు రావటం చాలా సంతోషంగా ఉంది. ఇప్పటికే గ్రామానికి మూడు జాతీయస్థాయి అవార్డులు దక్కాయి. గ్రామ ప్రజల ఐక్యత, పాలకవర్గం, ప్రజా ప్రతినిధుల తోడ్పాటుతోనే ఇది సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రణాళిక చేసుకున్నాము. ఇందుకు మేము సీఎం కేసీఆర్‌కు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఎంతో రుణపడి ఉన్నాము.

ఎర్రవల్లి సర్పంచ్ మొండి బాగ్య బిక్షపతి

ప్రజల సహకారం, అధికారుల తోడ్పాటుతోనే సాధ్యమైంది



గ్రామపంచాయతీ పౌర సేవలకు అంతర్జాతీయ నాణ్యత ధ్రువీకరణ ఐఎస్ఓ-9001 దక్కడం చాలా సంతోషంగా ఉంది. గ్రామ ప్రజల సహకారం, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి , మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారుల నిరంతర తోడ్పాటు, సహకారముతోనే ఇది సాధ్యమైంది.

పంచాయతీ కార్యదర్శి విద్యావికాస్ రెడ్డి

అభివృద్ధిలో దేశానికి ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక వర్గ సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు, తెలంగాణ ఏర్పాడ్డాక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు మార్కెట్ నిర్వహణపై తీసుకుంటున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, పదేండ్ల రాష్ట్ర ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణంలో ప్రజలు అందరు స్వచ్ఛందంగా విజయవంతం చేస్తున్న విషయాన్ని వారు స్పష్టం చేశారు. వ్యవసాయం, విద్యుత్తు, సంక్షేమం సహా ప్రతి రంగంలో సాధించిన అద్భుత విజయాలను పల్లె పల్లెన ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం 21 రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవాల పేరిట ఇంత అద్భుతంగా జరగటం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యుత్తు, వ్యవసాయం తోపాటు సాగు నీరు సహా ప్రతి రంగంలో దేశానికే ఆదర్శంగా ప్రగతిని నమోదు చేసిందని ఇతర రాష్ట్రాల ప్రజలు, నాయకులు, అధికారులు ఈ రోజు తెలంగాణకు వచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేడు స్వయంపాలన ఫలాలు ఎటువంటి పైరవీలకు తావు లేకుండా ప్రజలకు అందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం పటిష్టపరిచిన వ్యవసాయం, సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ప్రతి రంగంలో సాధించిన అభివృద్ధిని పేరు పేరునా ప్రజలకు చేరవేయడంలో దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. స్వరాష్ట్ర సాధన ఫలాలను అనుభవిస్తున్న తెలంగాణ ప్రజలతో వారి భాగస్వామ్యంతో పల్లె నుంచి పట్నం దాకాపండుగ వాతావరణంలో జరుగుతున్నందుకు పాలక వర్గం సభ్యులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ జె వెంకటేష్ గౌడ్, మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ , సూపర్వైజర్ మహిపల్, నాగరాజు, డైరెక్టర్లు బాస్కర్ రెడ్డి, మతిన్, రూబెన్, బాల కిషన్, యాదగిరి, ఏళ్లయ్య, రవి, శ్రీనివాస్, లలిత సాయిరెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వడ్ల పైసలు ఇయ్యకుంటే ఉద్యమిస్తాం

- ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపు
- పెట్టుబడికి పైసలు లేక రైతుల అవస్థలు
- సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

రైతులకు వడ్ల పైసలు ఖాతాల్లో వెంటనే జమ చేయకపోతే సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరించిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ 30 రోజులు గడిచినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వానాకాలం పెట్టుబడికి డబ్బులు లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అబద్ధాలు చెప్పి ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తానని, ఇప్పటివరకు ఇవ్వలేదని, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, రోజుకో కొత్త హామీ ఇస్తూ కాలం గడుపుతున్నారన్నారు. వర్షాలు లేక రైతులు ఆందోళనలో ఉంటే దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఆడంబరాలు జరుపుతున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ ఏమి సాధించాడని సంబరాలు జరుపుతున్నారో సామాన్య జనానికి ఇంకా అర్థం కావడం లేదని తెలిపారు. వెంటనే ధాన్యం డబ్బులు చెల్లించకుంటే సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం లేవనెత్తి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, మండల నాయకులు నీల బిక్షపతి, పుల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవితదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

- ఎంపీపీ శ్రీదేవి రాంచందర్ రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని ఎంపీపీ శ్రీదేవి రామచందర్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా విద్య అందుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి మన ఊరు మన బడి తో కొత్త పాఠశాలలు , అదనపు తరగతి గదులు, ఫర్నిచర్ అన్ని రకాల హంగులతో పాఠశాలలో రూపురేఖలు మారాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్నం భోజనం, అందిస్తుంది అన్నారు. గ్రామాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణ దినోత్సవం పి ఎస్ ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పి ఎస్ ఆర్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, టీఎస్.హెచ్.డి.సి చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, జ్యోతి ప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లకు, చింత ప్రభాకర్‌కు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం ఈ తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి కేసిఆర్ ,మంత్రి హరీష్ రావు సహకారంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లతా విజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభూ గౌడ్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, డి ఈ ఈ ఇంతియాజ్ ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, కౌన్సిలర్లు, అశ్విన్, శ్రీకాంత్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 5

సిద్దిపేట

శనివారం 17 జూన్ 2023



మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవ తెలంగాణ- గజ్వేల్

మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఉన్న మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులనీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గతంలో కూడా అధిక ఫీజులు తీసుకొని పేద విద్యార్థులకి అన్యాయం చేశారన్నారు. నాన్ టీచింగ్ బృందలతో కూడా దురుసుగా ప్రవర్తించడం,సరిగ్గా స్పందించక పోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించక పోగా విద్యార్థులకు సమస్యలు తీసుకొస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఒక విద్యార్థినీ సంవత్సరం జీవితం నాశనం చేశారన్నారు. ప్రిన్సిపల్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా సమస్యలు పరిష్కరించక పోగా బెదిరిస్తారని విద్యార్థినీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకొనే ఈ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని, లేని యెడల విద్యుతులతో కలసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

దీపిక మృతిపై సిబిఐ చేత విచారణ జరిపించాలి

ఆందోల్ నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి ముప్పారం ప్రకాష్



నవతెలంగాణ-వట్ పల్లి

బాసర ట్రిబుల్ ఐ ఐటీ లో ఈనెల 14న యాజమాన్య వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన దీపిక మృతిపై సిబిఐ చేత విచారణ జరిపించాలని ఆందోల్ నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి ముప్పారం ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మృతురాలి దీపిక కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతురాలిగా చూడాలనుకున్న తల్లిదండ్రుల ఆశలను ఆడి ఆశలను చేసిన యజమాన్యంపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తన సొంత మండలంలోని పక్క గ్రామమైన గొర్రెకల్ గ్రామానికి చెందిన విద్యార్థిని దీపిక మృతి పై ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ స్పందించకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు. కనీసం బాధిత కుటుంబాన్ని కూడ మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు పరామర్శించలేదంటే ఇదేనా స్థానికత్వమన్నారు. దీపిక తండ్రి వీరన్నతో మాట్లాడి జరిగిన విషయాలను తెలుసుకున్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా బహుజన సమాజ్ పార్టీ తరపున తమ మద్దతు ఉంటుందని వీరన్నను ఓదార్చడు. ఆయన వెంట జోగిపేట. వట్ పల్లి. పుల్కల్. రాయికోడు మండలాలకు చెందిన బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కార్యకర్తలు ఉన్నారు.

నాటి పాలకులకు సఫాయి కార్మికులంటే చిన్నచూపు

- **వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు**





నవ తెలంగాణ-సిద్దిపేట

నాటి పాలకులకు సఫాయి కార్మికులంటే చిన్నచూపని, కాంగ్రెస్ హయాంలో రూ.6,800 జీతం ఇచ్చేవారని, ఇప్పుడు రూ.15,800కు పెంచి గౌరవిస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో పట్టణ ప్రగతి దినోత్సవంలో మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతకు మేటి సిద్దిపేటని, సిద్దిపేట అంటేనే స్వచ్ఛతని, స్వచ్ఛత అంటేనే సిద్దిపేటగా పేరు తెచ్చుకున్నామన్నారు. నాడు కార్మికులకు కనీస వేతనం ఇచ్చేవారు కాదని, తొమ్మిదేళ్లలో కేసీఆర్ రెండున్నర రేట్లు జీతం పెంచారన్నారు. పందులను నిర్మూలించడంతో సిద్దిపేట స్వచ్ఛతకు మొదటి బాటలు పడ్డాయని, ఒక్క పార్కు లేని సిద్దిపేటలో ఎన్నో పార్కులు ఏర్పాటు చేసుకున్నామని, కోమటి చెరువు కోటి అందాలతో వెలుగొందుతున్నదన్నారు. ఒకప్పుడు మున్సిపాలిటీలు అంటే మొర్లు, పందులు, కుక్కలు, చెత్త కుప్పలుగా ఉండేదని, గత పాలకులకు ప్రజల సంక్షేమంపై శ్రద్ధ లేక పోయేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు మార్కెట్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, చక్కటి వైకుంఠ దామాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఒక్కటి కాదు రెండు కాదు స్వచ్ఛతలో, హరితహారంలో సిద్దిపేటకు 22 అవార్డులు వచ్చాయన్నారు. సిద్దిపేట పేరు లేకుండా కేంద్రం నుంచి గాని, రాష్ట్రం నుంచి కానీ అవార్డుల ప్రకటన ఉండవన్నారు. సమాజానికి చెత్త సేకరణలో గొప్ప సంస్కారం సిద్దిపేట ప్రజలు చూపారని, ఆరు నెలల తరువాత రంగనాయకసాగర్ చూస్తే దేశం అబ్బుర పడబోతున్నదన్నారు. సిద్దిపేట స్వచ్ఛబడి రాష్ట్రానికి స్పూర్తి గా మారిందని అన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దినదినాభివృద్ధి సాదిస్తూ, దేశంలోనే సిద్దిపేట మున్సిపాలిటీ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ఎన్నో ప్రభుత్వాలను, ముఖ్యమంత్రులను చూసినం.. గత పాలనకు, నేటి పాలనకు ఎంత తేడా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తమ రాష్ట్రాల్లో ఎందుకు జరగడం లేదన్న చర్చ దేశ వ్యాప్తంగా మొదలైందన్నారు. ఇదే అభివృద్ధి కావాలంటే మూడో సారి బీఆర్ఎస్‌కు ఘనవిజయం అందించాలన్నారు. అనంతరం 43 వార్డులలో ఉత్తమ వార్డులను, ఉత్తమ కౌన్సిలర్లను, ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను ఎంపిక చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.

నేడు పాములపర్తికి రానున్న మంత్రి హరీశ్‌రావు

ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామంలో కావేరి సీడ్స్ భాస్కర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన 35 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పాములపర్తిలో బండల కాలనీ వాసులకు నిర్మించిన డబుల్ బెడ్ రూంలను ఆయన గడ అదికారితో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ తహాశీల్దారు బాగ్యరేఖ, గడ ఎంపీడీవో పట్టాభిరామరావు,ఆర్ఐలు హరిశ్,నర్సింలు, తదితరులున్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని రామాలయ 33వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, అర్చకులు తిగుళ్ల రామ్మూర్తి శర్మ, పార్నంది ఆంజనేయ శర్మ, పానుగంటి తిరుపతయ్య, ఆలయ నిర్వాహకులు ఉప్పల వైకుంఠం, నాళ్ళ మల్లేశం, బుస్సా బాలయ్య, తొడుపునూరి జగదీశ్వర్, నాళ్ళ గౌరీషా, జైన బుచ్చయ్య , భక్తులు తదితరులు పాల్గొన్నారు

దేశంలో గుణాత్మక మార్పు కేసీఆర్‌తోనే సాధ్యం



నవ తెలంగాణ-గజ్వేల్

దేశంలో గుణాత్మక మార్పు సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బైరం శివకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత వైద్య, విద్య రంగాల్లో పురోగతిని చూసి దేశాన్ని ముందుకు నడిపే శక్తి సామర్థ్యం ఉన్న నాయకుడన్నారు. దేశాన్ని గత 75 ఏళ్లుగా పాలిస్తున్న పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఏ స్థితిలో ఉంచారో మనకు కనబడుతుందన్నారు. అభివృద్ధిని చూపించి ఓట్లడగడం మానేసి మతాల పేరుతో ఓట్లు అడుగుతున్న పార్టీలకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

25 వరకు మలబార్ గోల్డ్ , డైమండ్స్ షో రూమ్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మలబార్ గోల్డ్ , డైమండ్స్ షోరూంలో 16 నుంచి 25 వరకు వెండి ఆభరణాలు, వెండి వస్తువులను ప్రదర్శన ఉంటుందని, ఈ ప్రదర్శనలో ప్రతి రూ 5000 వెండి ఆభరణాల కొనుగోలుపై రూ.500 ప్రత్యేక తగ్గింపు, వెండి వస్తువులపై ప్రత్యేకమైన ఆఫర్లు ఉన్నాయని ప్రముఖ వైద్యురాలు రమ అన్నారు. శుక్రవారం ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐ ఎ. ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుంచి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, పిఆర్ఓ వాజీద్, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేవైఎం పూర్తిస్థాయి మండల కమిటీ నియామకం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం బీజేవైఎం మండల సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించుకొని మండల పూర్తి స్థాయి కమిటీని ప్రకటించుకోవడం జరిగింది. ముఖ్యాతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి కూడిక్యాల రాములు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేవైఎం నాయకులు అందరూ తమ తమ గ్రామాల్లో ఉన్న సమస్యలపై కొట్లాడాలని అన్నారు. పంచాయతీలకు నిధులు లేవు సర్పంచులకు బిల్లులు రావు సఫాయి కార్మికులకు జీతాలు సకాలంలో అందవు ఇదే కేసీఆర్ పల్లె ప్రగతి విధానమా అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కోటలు దాటాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటావన్నారు. ముఖ్యమంత్రి కావడానికి గజ్వేల్ నుంచి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే గజ్వేల్ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ నియోజకవర్గ పేద ప్రజలకు ఉపాధి కల్పించడంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గజ్వేల్‌లో బీఆరెస్ పార్టీకి బుద్ది చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మైపాల్ యాదవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చంద స్వామి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సుధాకర్, అజిత్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిలు బీమరి గణేష్, తీగుల్ యాదగిరి, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, వేణు, రాజకుమార్ ,బీజేవైఎం కోశాధికారి కొమురోజు హరికృష్ణ చారి, బీజేవైఎం మండల కార్యదర్శులు నర్రబాలు, ప్రవీణ్, శ్రీనివాస్ సభ్యులు లింగాల కిషన్, మురళి పాల్గొన్నారు.

విద్యార్థిని లిఖిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

బాసర ట్రిబుల్ ఐటీలో యజమాన్యం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని లిఖిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని బీఎస్పీ గజ్వేల్ నాయకులు కర్ణాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ మల్లన్న సాగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే లిఖిత ప్రాణాలు కోల్పోయిందన్నారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా లిఖిత తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. లిఖిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లిఖిత తండ్రి ఆరోగ్యం బాగా లేదని ప్రభుత్వం స్పందించి వైద్యం చేయించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ నాయకులు ఓం ప్రకాష్, నరేష్, ఎల్లం, కర్ణాకర్, మహేందర్, భూపాల్, అశోక్, అనిల్, హరికృష్ణ, స్వామి, రంగస్వామి, వంశీ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : బాసర ట్రిబుల్ ఐటీలో యాజమాన్యం నిర్లక్ష్యంతో చనిపోయిన విద్యార్థిని లిఖిత తల్లిదండ్రులను బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ లు తిప్పారం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను వేరువేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిఖిత గౌడ్ మరణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల హత్యగా పరిగణించాలన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో విద్యార్థిని చనిపోతే కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే బిఎస్పీ పార్టీ బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కొండపాక మండల అధ్యక్షులు కొంచెం రవి జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓం ప్రకాష్ , జిల్లా కార్యదర్శి కొండనొల్ల నరేష్ ,గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్ , నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ,ప్రధాన కార్యదర్శి మొండి కరుణాకర్, కుకునూరుపల్లి మండల అధ్యక్షులు బాకోలా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా సైక్లింగ్ ఎంపికలకు మంచి స్పందన






జిల్లా యువజన సంక్షేమ, క్రీడాల శాఖ అధికారి నాగేందర్

నవ తెలంగాణ-సిద్దిపేట

ఖేలో ఇండియా సిద్దిపేట జిల్లా సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన సైక్లింగ్ ఎంపికలకు 86 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు జిల్లా యువజన సంక్షేమ. క్రీడా శాఖ అధికారి నాగేందర్ తెలిపారు. శుక్రవారం గౌట్ ఆఫ్ ఇండియా సాయ్, కేలో ఇండియా సైక్లింగ్ సిద్దిపేట సెంటర్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 12 నుంచి 16 సంవత్సరాల మధ్య ఉన్న బాల, బాలికలకు సైక్లింగ్‌లో శిక్షణ పొందాలని ఆసక్తి ఉన్నవారికి రన్నింగ్, సైక్లింగ్, మెడిసిన్ బాల్, ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ అంశాలలో పోటీలు నిర్వహించామని, మెడికల్ చెక్ అప్ కూడా చేసినట్లు తెలిపారు. వచ్చిన వారిలో ప్రతిభ చూపిన 20 మంది బాలికలను, 20 మంది బాలురను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారికి ఖేలో ఇండియా సెంటర్ ద్వారా జెర్సీ, ట్రాక్ షూట్, షూ, హెల్మెట్ అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి రూ 7 లక్షలు రానున్నాయని , అందులో మూడు లక్షలు కోచ్ వేతనానికి, రెండు లక్షలు సైకిల్ ఎక్విప్మెంట్ కు, రెండు లక్షలు జిల్లా ఖేలో ఇండియా సైకిల్ సెంటర్ నిర్వహణకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు, పిడి సుజాత, పిఈటిలు సువర్ణ, సంధ్య , ఫిట్నెస్ థరపిస్ట్ అజయ్, కోచ్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఇంటిపై ఐటీ దాడులు రాజకీయ కక్ష సాధింపు


రాయపోల్ ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్



నవ తెలంగాణ-రాయపోల్

మెదక్ పార్లమెంట్ సభ్యులు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, కొత్త ప్రభాకర్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ పార్టీ ఐటి దాడులకు పాల్పడుతుందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కేంద్ర సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాష్ట్రంలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లపై ఐటీ, ఈడీ దాడులకు పాల్పడుతున్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంటిపై ఐటీ దాడులు నిర్వహించి రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్నారన్నారు. ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఎన్నో సంవత్సరాల క్రితం నుండి వ్యాపారం చేస్తున్నారని వారు ఏ రోజు కూడా ప్రభుత్వానికి ఆదయ పన్నులు చెల్లించకుండా మోసం చేయలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విస్తృత పర్యటనలు చూసి ఓర్వలేక రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేకనే ఇలాంటి దాడులకు బీజేపీ పాల్పడుతుందన్నారు. ఈడీ, ఐటీ దాడులకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి భయపడి వెనకడుగు వేయరని, దుబ్బాక ప్రజలకు సేవ చేయడానికి ముందుకు సాగుతారన్నారు.

దుబ్బాకలో ఘనంగా పట్టణ ప్రగతి సంబరాలు



నవతెలంగాణ-దుబ్బాక


రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా "తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం" అన్న కార్యక్రమాన్ని శుక్రవారం దుబ్బాక పురపాలక సంఘం కార్యాలయం వద్ద సంబరాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రంగవల్లుల పోటీలు, అనంతరం పట్టణ ప్రగతి ర్యాలీని నిర్వహించారు. పోచమ్మ ఆలయం వద్ద కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో కలిసి మానవహారం నిర్మించారు.ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్ పర్సన్ వనిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. సుమారుగా 70 మంది కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది,సఫాయి కార్మికులకు ప్రశంసా పత్రాలతో పాటు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, ఇంజనీరింగ్ ఏఈ యాదగిరి, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా సివో రేణుక, వర్క్ ఇన్ స్పెక్టర్ బుస ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్ కుమార్, ఆర్పిలు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రాక

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని హనుమ తండాకు శనివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రానున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం విలేకర్ల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు దూల్మిట్ట మండలంలో హనుమతండ గ్రామపంచాయతీ వద్ద గిరిజన ఉత్సవాలను ప్రారంభించేందుకు . జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు.


పంచాయతీ భవన నిర్మాణం కోసం భూమి పూజ.



నవతెలంగాణ-తొగుట

నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశామని సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీటీసీ సూతరి లలిత రమేష్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గతంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రూ.10 లక్షలు మంజూరు కాగా నూతనంగా ఎన్ఆర్ఈ జీయెస్ ద్వారా రూ. 20 లక్షలు మొత్తం రూ. 30 లక్షలు నిధులు మంజూరు కావడంతో నూతన భవనం నిర్మాణం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్యామల, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు అనిత,మాధవి,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

నర్సరీని కేంద్రాన్ని పరిశీలించిన ఏపీవో



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని వంగ రామయ్య పల్లి గ్రామంలోని నర్సరీ కేంద్రాన్ని శుక్రవారం ఏపీవో పద్మ , సర్పంచ్ విజయలక్ష్మితో కలిసి పరిశీలించారు. గ్రామంలో వర్షాలు పడటంతో మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నర్సరీ కేంద్రంలో 11 వేల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు..


మున్సిపల్ ఆధ్వర్యంలో వాహనాల ర్యాలీ



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గజ్వేల్‌లో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపాల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ అధికార సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు అక్కడి నుంచి తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ వాహనాలను అందంగా ముస్తాబు చేసి ప్ల కార్డులతో గజ్వేల్ ప్రధాన రోడ్డు పై కన్నుల పండువగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు సన్మానం నిర్వహించారు.

బెక్కల్ దుర్గామాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో దుర్గామాత పండుగ సందర్భంగా. ఆలయాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి. దర్శించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. గ్రామస్తులు. పాల్గొన్నారు

టైలర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి జాతీయ టైలర్స్ డేను పురస్కరించుకొని జగదేవపూర్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేష్ జగదేపూర్ గ్రామానికి చెందిన టైలర్స్ ను ఘనంగా సన్మానించారు. శాలువాతో సన్మానించి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. టైలర్స్ అందరూ కూడా ఆర్థికంగా ఎదగాలని కోరుకుతున్నామన్నారు.

బొప్పాపూర్‌లో నూతన కమిటీలు ఏర్పాటు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

నూతన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ ఆదేశానుసారం శుక్రవారం నూతన గ్రామ సోషల్ మీడియా, యువత, విద్యార్థి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బొప్పాపూర్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడిగా మారి నితిన్,గ్రామ యూత్ అధ్యక్షుడు గా రాగుల సంతోష్ గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా, పర్స వినయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ యువత అధ్యక్షులు పాపని సురేష్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బాకలో ప్రభాకరన్న చేసిన అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఐటీ సోదాలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఎవరూ ఎన్ని కుట్రలు పన్నినా మెదక్ ఎంపీ ఓ వైట్ పేపర్ అని లెక్కలు పక్కగా ఉంటాయని వారు అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ నియోజకవర్గ అభివృద్ధికి నిరోధకంగా మారుతూ అడ్డుపుల్లగా మారుతున్నారని ఆరోపించారు. కొంతమంది కండ్లు పగటిపూట దుబ్బాకలో కనిపిస్తాలేవంటూ ఎద్దేవ చేశారు.కార్యక్రమంలో దుబ్బాక సోషల్ మీడియా వారియర్ ఎర్రోళ్ల రాజు, గ్రామ బీఆర్ ఎస్ అధ్యక్షుడు, మాదవనేని కమలాకర్ రావు, బండమల్లయ్య, ఉప సర్పంచ్ రాజు,సీనియర్ నాయకులు దొడ్డ వెంకటస్వామి,దుబ్బరాజ గౌడ్,వంగ నర్సాగౌడ్, బాల్ లింగం గౌడ్,రాగుల వెంకటేష్,గౌడ్, తదితరులు పాల్గొన్నారు

సమాచారం లేకుండా పదవి నుంచి తొలగిస్తారా?

నవతెలంగాణ-చేర్యాల

బీఆర్ఎస్ చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న తనకు ఎలాంటి సమాచారం లేకుండానే ఆ పదవి నుంచి తొలగించి వేరొకరిని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని పచ్చిమడ్ల మానస ప్రశ్నించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని, పార్టీ కోసం ఎన్నో సేవలందించిన తనను ఈ విధంగా చేయడం సరికాదన్నారు. ఇటీవల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు తనను ఆహ్వానించలేదని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పార్టీ నుంచి తనను దూరం చేయలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.


నల్ల పోచమ్మ దేవాలయానికి విరాళం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మాజిద్ పల్లి గ్రామంలోని నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయానికి కాంగ్రెస్ నాయకుడు పిసిసి డిలిగేట్ సభ్యులు జస్వంత్ రూ.20,000 రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపాడు. మహేందర్ గౌడ్, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎంపీపీ ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, కొండాపూర్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన ముగ్గురి కుటుంబాలను మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. జాలపల్లి గ్రామానికి చెందిన బందారం ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి రూ.20 వేలు, కొండాపూర్ మంక్య నాయక్ కుటుంబానికి రూ.10 వేలు, మల్లన్న గుట్ట తండాకు చెందిన మూడవ సోమ్లా నాయక్ కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, బిఆర్ఎస్ దూల్మిట్ట మండల యూత్ అధ్యక్షుడు బడుగు సాయిలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల పాఠశాలలో దే వాచ్ మెన్ పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి శుక్రవారంనాడు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 10 వ తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాన్నారు. అలాగే మోడల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్ కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాన్నారు. అందుకు 7వ తరగతి ఉత్తీరనులై ఉండి,18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు దారులు జగదేవపూర్ వాసులై ఉండి, నివాస ధ్రువీకారణ పత్రంతో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.